# కబాబ్ ఫెస్టివల్ ప్రారంభం



సికింద్రాబాద్ ప్యారడైజ్ హోటల్స్‌లో మజేదార్ కబాబ్ ఫెస్టివల్‌లో ఓ వంటకం

బేగంపేట, ఆగస్టు 19: నగరంలో భోజన ప్రియులు ఆనందించేందుకు ఐకానిక్ బ్రాండ్లలో ఒకటైన ప్యారడైజ్ 25 రకాల కబాబ్ ఫెస్టివల్‌ను ప్రారంభించింది. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బుధవారం సికింద్రాబాద్ ప్యారడైజ్ హోటల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ప్యారడైజ్ ఫుడ్‌కోర్ట్ డైరెక్టర్ కజిం హిమతి హాజరై ఫెస్టివల్‌ను ప్రారంభించారు. 45 రోజులపాటు నగరంతోపాటు బెంగుళూరులోని అన్ని ప్యారడైజ్ రెస్టారెంట్లు, హోటళ్లలో కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. కబాబ్ ఫెస్టివల్‌లో చికెన్, మటన్, ఫిష్, ప్రాన్స్‌తోపాటు శాఖాహారం అందిస్తున్నామని డైరక్టర్ తెలిపారు. ప్యారడైజ్ హైదరాబాద్, బెంగుళూరులో పలు అవుట్‌లెట్స్ ప్రారంభించిందని, త్వరలో చెన్నై నగరాలల్లోనూ శాఖలను ఏర్పాటు చేస్తామని ఫుడ్‌కోర్టు డైరక్టర్ హిమతి పేర్కొన్నారు.